**1వ పాఠం** **జూన్ 27- జూలై 3**

# సాక్ష్యము ఎందుకివ్వాలి?

**సబ్బాతు మధ్యాహ్నము** **జూన్ 27**

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : యాకోబు 5:19, 20; లూకా 15:6; జెఫన్యా 3:17 యోహాను 7:37, 38; 1తిమోతి 2:3,4; 2 కొరింథి 5:14,15.**

**కంఠతవచనం : "ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన, మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు" (1తిమోతి 2:3,4).** మానవులందరు, అన్ని ప్రాంతములవారు, దేవుని ప్రేమకు స్పందించి ఆయన కృపను అంగీకరించి తన ఆత్మ ద్వారా రూపాంతరము చెంది (మార్పు చెంది) ఆయన రాజ్యములోనికి రక్షింపబడాలని దేవుడు ఎంతో కాలము నుండి కనిపెట్టుకొనియున్నాడు. మన రక్షణకు మించిన వేరొక గొప్ప కోరిక ఆయనకు లేదు. ఆయన ప్రేమకు ఎల్లలు లేవు. ఆయన కరుణ కొలువలేనిది. ఆయన దయకు అంతము లేదు. ఎంత చేసిన తరగనిది ఆయన క్షమాగుణము. ఆయన శక్తి అనంతమైనది. బలియర్పణలు కోరే అన్యదేవతలవలె కాకుండా మన దేవుడు సర్వోన్నతమైన ప్రాణ త్యాగమును చేసెను. మనము రక్షింపబడాలని ఎంత కోరిక కలిగియున్నను మనలను రక్షించుట కొరకు మనకన్నా ఎక్కువ ఆయన ఆశించుచున్నాడు" (1తిమోతి 2:4). ఆయన హృదయవాంఛ అంతయు నీరక్షణ మరియు నా రక్షణయైయున్నది.

యేసును గూర్చి సాక్ష్యమివ్వడమంటే ఆయనను గూర్చి చెప్పడమే అని దాని అర్ధము. మనలను రక్షించుట కొరకు ఆయన ఏమి చేసాడు. మన జీవితాలను ఏవిధముగా మార్చాడు. ఆయన సౌందర్యమైన స్వభావమును గూర్చి, ఆయన ఏమైయున్నాడనే విషయాన్ని గూర్చి వివరించే ఆయన వాక్యములో ఉన్న ఆశ్చర్యకరమైన సత్యములను గూర్చి వివరించుటే సాక్ష్యమివ్వడములో భాగమైయున్నది. ఆయనను గూర్చి సాక్ష్యము ఎందుకివ్వాలి? ఆయన ఏమైయున్నాడో మరియు ఆశ్చర్యమైన ఆయన కృపను అనుభవ పూర్వకముగా తెలుసుకున్నపుడు, ఆయన ప్రేమ యొక్క శక్తిని కనుగొనినప్పుడు మనము నిశ్శబ్దముగా ఉండలేము. సాక్ష్యము ఎందుకివ్వాలి? ఆయనతో మనము కలిసి పనిచేసినప్పుడు ఆయన కృప ద్వారా రక్షింపబడిన ప్రజలు పొందే ఆనందములో మనము ప్రవేశించుట ద్వారా మరియు ఆయన ప్రేమ ద్వారా మార్పు చెందినవారిని చూచినపుడు ఆయనను గూర్చి సాక్ష్యమివ్వకుండా ఉండలేము.

–జూలై 4 సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు ఈ వారము పాఠమును చదువుడి.

ఆదివారం జూన్ 28

## రక్షణ పొందుటకు అవకాశములను సమకూర్చుట

దేవుడు అనుదినము తనను గూర్చి ప్రతిచోట తెలుసుకొనుటకు అవకాశములను సమకూర్చుచున్నాడు. ఆయన పరిశుద్ధాత్మ ద్వారా మనుష్యుల హృదయాలను కదిలించుచున్నాడు. సుందరమును మరియు సంక్లిష్టమైన ప్రకృతి ప్రపంచములో ఆయన తనను తాను బయలుపర్చుకొనుచున్నాడు. అనంతమైన జ్ఞానము మరియు శాశ్వతమైన శక్తి స్వరూపుడైన దేవుని గూర్చి ఎంతో విశాలమైన క్రమముతో కూడిన విశ్వమంతయు వివరించుచున్నది. మనలను తన చెంతకు చేర్చుకొనుటకు మన జీవితాలలో ముందు జాగ్రత్త చర్యలను చేపట్టి మరియు అనుకూలమైన పరిస్థితులను కలుగజేయుచున్నాడు.

ఆయన ఆత్మ యొక్క ప్రభావముల ద్వారా, ప్రకృతిలో ఉన్న ఘనమైన విషయాల ద్వారా మరియు ఆయన తీసుకొనే ముందు జాగ్రత్త చర్యల ద్వారా దేవుడు తనను తాను బయలుపర్చుకొనుచున్నను యేసు క్రీస్తు యొక్క సువార్త పరిచర్య ద్వారా మరియు ఆయన జీవితము ద్వారా దేవుని యొక్క పరిపూర్ణమైన ప్రేమ బయలుపర్చబడుచున్నది. ఇతరులతో మనము క్రీస్తును గూర్చి పంచుకొనేటప్పుడు వారు రక్షింపబడులాగున మనము వారికి చక్కటి అవకాశమును అందిస్తున్నాము.

**లూకా 19:10 చదువుడి. దానిని యాకోబు 5:19తో పోల్చి చూడుడి. భూమి మీదికి క్రీస్తు రావడానికి గల ఉద్దేశమేమైయుంటుందని లూకా సువార్త బోధించుచున్నది? తప్పిపోయిన వారిని రక్షించుటకు క్రీస్తు చేయుచున్న తన పనిలో ఏవిధముగా మన సహకారమును ఆయనకు అందించగలము?**

-----------------------------------------------

-----------------------------------------------

యాకోబు పత్రిక ప్రకారము "పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్లించువాడు మరణమునుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను" (యాకోబు 5:20). అని వున్నది. ఈ తలంపును గూర్చి రోమా పత్రిక చక్కగా విపులీకరించుచున్నది. రోమా 1 మరియు 2వ అధ్యాయములో ప్రకృతిలో బయలు పర్చబడిన దేవుని చూసిన అన్యజనులు మరియు పరిశుద్ధ లేఖనములలో ప్రవచనముల ద్వారా బయలుపర్చబడిన దేవుని అంగీకరించిన యూదులు వీరందరు కూడా క్రీస్తు లేకుండా తప్పిపోయిన వారే అని తేట తెల్లమగుచున్నది. రోమా 3–5లో విశ్వాసము ద్వారా మాత్రమే కృప ద్వారా రక్షణ దొరుకునని అపొస్తలుడు వివరించుచున్నాడు. (రోమా 6–8)లో ప్రతి విశ్వాసిని ఏ కృప అయితే నీతిమంతునిగా (నిర్దోషిగా) ఎంచుతుందో అదే కృప ప్రతి విశ్వాసిని పరిశుద్ధునిగా (పవిత్రునిగా) పరిగణిస్తుంది.

"ఎందుకనగా ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడోవాడు రక్షింపబడును" రోమా 10:13 అని రోమా 10లో వివరింపబడింది. ఇంకా కొన్ని విషయాలను ఆయన వివరిస్తూ ప్రభువును నమ్మనటువంటి వాడు ఆయనను పిలువడు. వారు ప్రభువును గూర్చి వినియుండని యెడల వారు నమ్మలేరు. మరియు ఎవరైనా వారికి బోధించని యెడల వారు ప్రభువును గూర్చి వినియుండని యెడల వారు వినలేరు (రోమా 10:14, 15) మహిమాన్వితమైన సువార్తతో తప్పిపోయిన ప్రజల యొద్దకు మనము వెళ్ళే విధముగా రక్షణ ప్రణాళికలో మనము దేవునితో సంబంధము కలిగియున్న గొలుసులోని కొక్కెం వంటి వారము.

**ప్రజలు రక్షించబడుటకు వారికున్న ఒకే ఒక మంచి అవకాశముగా ఉండునట్లు సాక్ష్యమిస్తున్నాము. మానవ జాతిని విమోచించుటకు దేవునికున్న ప్రణాళికలో మన పాత్ర ఏమైయున్నది? ఈ విషయాన్ని గూర్చి ఆలోచించు. నీ సొంత పెదవుల ద్వారా ఎందరు సువార్తను విన్నారు?**

---------------------------------------------

---------------------------------------------

సోమవారం **జూన్ 29**

## యేసు ప్రభువును సంతోషపెట్టుట

"నీ రోజు ఎలా గడుస్తుంది" అని నిన్నెవరైనా అడిగారా? నేడు నీకు సంబంధించి అన్ని విషయాలు సక్రమముగానే ఉన్నవా? ఈ ప్రశ్నలను నీవు దేవుడ్ని అడిగినట్లయితే ఏవిధముగా ఉంటుంది? దేవుడా నీ రోజు ఎలా గడుస్తున్నది? నీకెటువంటి జవాబు వస్తుందని అనుకొనుచున్నావు? బహుశ ఒక జవాబు మాత్రము ఈ విధముగా ఉండి యుండవచ్చును. "నా ఈరోజు చాలా జటిలముగానే ఉన్నది. ఒక వెయ్యి శరణార్థుల శిబిరములో చిన్న పిల్లలు చలితోను, ఆకలితోను ఏడుస్తూ ఉంటే వారిని చూచిన నా కన్నులు నీళ్ళతో నిండినవి. చాలా జన సాంద్రత కలిగిన ప్రపంచ పట్టణము యొక్క వీధులలో నేను నడిచి వెళ్లుచుండగా గృహ వసతి లేనటువంటి వారిని మరియు నిరుపేద అనాథలను చూసినప్పుడు వారితో కలిసి నేను కూడా దుఃఖించితిని. అనేక విధాలుగా వేధింపులకు గురైన స్త్రీలను భయభ్రాంతులతో బ్రతుకుచున్న చిన్న బిడ్డలను లైంగిక బానిసలుగా అమ్మి వేయబడుట చూచినపుడు నా హృదయము పగిలిపోవుచున్నది. యుద్ధముల వలన సంభవించిన విధ్వంసమును ప్రకృతి విపత్తుల వలన సంభవించిన అపారమైన నష్టమును చూచినప్పుడు నిస్సత్తువతో కూడిన మరణాంతకమైన వ్యాధులతో వేదనపడుచున్న వారిని చూచినప్పుడు, ఈనా రోజు నన్ను దుఃఖముతో నింపి వేయుచున్నది. ఆయన పరిస్థితిని అవగాహన చేసుకొని "అయితే దేవా నీ హృదయానికి సంతోషమును కలుగచేసే విషయమేదైనా ఉందా? ఏదైనా ఒక విషయము నీవు ఒక పాట పాడే విధముగా చేయగలదా? అని నీవు ఆయనను ప్రశ్నించినచో ఆయన జవాబు ఏమైయుంటుంది?

**లూకా 15:6,7,9,10 మరియు 22-24, 32 చదువుడి. ఈ వృత్తాంతాలన్ని ఎట్లు ముగిసినవి? వాటి ముగింపు దేవుని గూర్చి నీకేమి చెప్పుచున్నవి?**

---------------------------------------------

---------------------------------------------

తప్పిపోయిన వారు కనుగొనబడినప్పుడు పరలోకమంతయు సంతోషించును. రోగములతోను, విపత్తులతోను మరియు మరణముతోను నిండియున్న ఈ లోకములో మనము ఇతరులకు రక్షణను గూర్చిన శుభవార్తను పంచుకొనుట ద్వారా దేవుని యొక్క హృదయమునకు ఆనందమును తీసుకొని రాగలము సాక్ష్యమిచ్చుట ద్వారా దేవుని యొక్క హృదయమునకు ఆనందాన్ని తీసుకొనిరాగలమనే విషయాన్ని మనము గ్రహించుట వలన అది మనలను క్రీస్తు యొక్క ప్రేమను ఇతరులతో పంచుకొనుటకు ఒక గొప్ప ప్రేరేపణను మనలో కలుగజేస్తుంది.

క్రీస్తు యొక్క ప్రేమను తప్పిపోయిన వారికి ప్రకటించినప్పుడెల్లా పరలోకమంతయు స్తుతిగానము చేయును.

**జెఫన్యా 3:17 చదువుడి. మనలను రక్షించగలిగే ఆయన కృపను మనము అంగీకరించినప్పుడు మన ప్రభువు యొక్క ప్రతి స్పందన ఏవిధంగా ఉంటుంది?**

ఈ దృశ్యమును ఒకసారి ఊహించుకొనండి. నీవిచ్చిన సాక్ష్యమును బట్టి ఒక పురుషుడు లేక ఒక స్త్రీ లేక ఒక బాలుడు లేదా బాలిక యేసును అతని లేక ఆమె యొక్క వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించియుండవచ్చును. నీ సాక్ష్యము పరిచర్య ద్వారా క్రీస్తును వారి రక్షకునిగా అంగీకరించినప్పుడు యేసు ప్రభువు సంతోషిస్తారు. పరలోకమంతయు ఉల్లాసముతో పరమానంద భరితులై గొప్ప శబ్దముతో పాటలు పాడుదురు. శక్తిమంతుడైన మన రక్షకుడు మారుమనస్సు పొందిన ఆ వ్యక్తిని బట్టి సంతోషిస్తాడు. నీవిచ్చిన సాక్ష్యమును బట్టి విచారముతో నిండియున్న లోకములో దేవుని యొక్క హృదయమునకు ఆనందమును కలుగజేయుచున్నదని తెలుసుకొనుటకంటే మించిన తృప్తినిచ్చే ప్రతిఫలము ఇంకేమి ఉంటుంది?

## మంగళవారం జూన్ 30

## ఇచ్చుట ద్వారా వృద్ధి పొందుట

మృత సముద్రము భూమి యొక్క అతి పల్లపు ప్రాంతముగా గుర్తించబడినది. సముద్ర మట్టమునకు అది 1,388 అడుగులు కింద ఉన్నది. ప్రపంచములో అతి దిగువున ఉన్న సముద్రముగా అది పేరుగాంచినది. యొర్దాను నది గలిలయ సముద్రము మీదుగా ప్రవహించి అటు తరువాత యొర్దానులోయ గుండా ప్రవహించి మృత సముద్రములో కలిసి పోవుట ద్వారా అది అంతమవుతుంది.

అక్కడ తీవ్రమైన సూర్యరశ్మి లభించడముతో పాటు అదొక ఎడారి ప్రాంతమై ఉండుట వలన విపరీతమైన వేడి మరియు పొడి వాతావరణము ఏర్పడి నీరు చాలా వేగముగా ఆవిరిగా మారుతుంటుంది. మృత సముద్రపు నీటిలో 33.7 శాతము ఉప్పు మరియు ఖనిజములుండుట వలన మృత సముద్రము యొక్క అడుగు భాగమున కొన్ని రకాలైన బాక్టీరియా మరియు సూక్ష్మ జీవులు తప్ప మరి ఇతర ఏ ప్రాణులు అనగా చేప జాతికి వృక్ష జాతికి చెందిన ప్రాణులేవియు మృత సముద్రములో జీవించలేవు.

మన క్రైస్తవ జీవితములో ప్రవహించే దేవుని యొక్క కృప ఇతరుల జీవితాలలోనికి మన ద్వారా ప్రవహించనియెడల మనము నిశ్చలమైన స్థితిలోనికి నెట్టబడినవారమై మృత సముద్రములో జీవమునకు చోటులేనట్లు మనము కూడా మృత సముద్రమువంటి వారముగా పరిగణింపబడతాము. క్రైస్తవులముగా మనము ఆవిధముగా జీవించవలసినవారము కాదు.

**యోహాను 7:37, 38 మరియు లూకా 6:38 చదువుడి. మృత సముద్రమునకు పోలిన అనుభవమునకు బదులు విశ్వాసులు క్రీస్తు యొద్ద నుండి సేద దీర్చే జీవ జలము పొందినప్పుడు కలిగే నిజ ఫలితమేమైయుంటుంది?**

-----------------------------------------------

-----------------------------------------------

“మన సహాయములేకుండానే పాపులను రక్షించాలనే తన లక్ష్యమును దేవుడు చేరుకొనగలిగేవాడే. అయితే క్రీస్తును పోలిన స్వభావము మనలో ఏర్పడుటకు వీలుగా ఆయన

పనిని మనము పంచుకోవలసియున్నాము. ఆయన చేసిన బలియాగము ద్వారా ఆత్మలు విమోచింపబడుచున్నావనే ఆయన ఆనందములో మనము కూడా ప్రవేశించునట్లు పాపులను రక్షించే ఆయన సేవలో మనము పాల్గొనవలసియున్నాము" –ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 142.

జయించగలిగే వారు వారిలోనుండి వెలుపలకు రావలసియున్నది. ఇతరుల రక్షణ కొరకు అత్యంత ఆసక్తి కలిగియుంటేనే తప్ప ఈ గొప్ప కార్యము నెరవేర్చబడదు. ఎలెన్ జి వైట్, క్రైస్తవ విద్య యొక్క ప్రాథమిక సూత్రములు పుట 207.

మన స్వంత జీవితాలలో క్రీస్తు ఏమి చేసి యున్నాడో దానిని మనము ఇతరులతో పంచుకొనుట ద్వారా ఎదుగుదుము. క్రీస్తులో మనకు ఏమి అనుగ్రహింపబడెనో వాటిని మనము పరిశీలించినట్లయితే మనము పొందిన వాటిని ఇతరులతో పంచుకొనుటకు కేవలం మన స్వార్ధము తప్ప మరి ఏది అడ్డువస్తుంది? అదే సమయములో మన విశ్వాసమును ఇతరులతో పంచుకొనుటలో అపజయము పొందిన యెడల మన ఆధ్యాత్మిక జీవితము మృత సముద్రమువలె నిలిచిపోవుట చేత మురికిగా మారిపోవును.

**ఇతరుల అవసరములను తీర్చే విషయములోను ఇతరులతో ప్రార్ధించే విషయములోను, ఇతరులకు సాక్ష్యమిచ్చే విషయములోను నీ స్వానుభవము ఏమైయుంది? ప్రభువుతో నడుచుటకును నీ స్వంత విశ్వాసమును కాపాడుకొనుటలోను ఈ అనుభవాలు ఏవిధముగా వాటి ప్రభావమును చూపించెను?**

బుధవారం జూలై 1

## క్రీస్తు యొక్క ఆజ్ఞకు విశ్వాసమును చూపించుట

క్రీస్తుకు విశ్వాసపాత్రులైయుండాలంటే ఆయన చిత్తమును నెరవేర్చాలనే నిబద్ధత కలిగియుండాలి. ఆయన ఆజ్ఞలకు విధేయత చూపించవలసిన అగత్యము లేక తప్పనిసరియై యున్నదని గ్రహించాలి. అప్పుడు తప్పిపోయిన వారిని రక్షించుటలో ఆయన హృదయ స్పందనతో కలిసి స్పందించే హృదయము వారిలో ఏర్పడుతుంది. దాని ప్రాధాన్యతలు యేసు యొక్క ప్రాధాన్యతలను అనుసరించి ఉంటాయి.

**1తిమోతి 2:3,4 మరియు 2 పేతురు 3:9 చదువుడి. దేవుని హృదయమును గూర్చి ఈ వాక్యాలు మనకేమి చెప్పుచున్నవి? ఆయన ప్రాధాన్యత ఏమిటి?**

------------------------------------------------

------------------------------------------------

మనుష్యులను రక్షించాలనే ఆవేశం దేవుడు కలిగియున్నాడు. దానికి మించి మరొక ప్రాముఖ్యమైన విషయమంటూ ఆయనకు లేదు. "మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానముగలవారై యుండవలెనని ఆయన యిచ్ఛయించుచున్నాడు" (1తిమోతి 2:4). "ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘ శాంతముగలవాడై యున్నాడు" (2పేతురు 3:9). ఈ వాక్యమును గూర్చి ఎన్‌డిఎ బైబిలు వ్యాఖ్యానము ఏమి చెప్పుచున్నదో చూచిన యెడల "యిచ్ఛయించుచున్నాడు" అనే మాటకు గ్రీకు భాషలో "బేటొమె" అనగా "కోరిక" అనునది మనసు తన ఇష్టమును చూపుచున్నది" అనే భావము వ్యక్తపర్చబడమైయున్నది. వ్యాఖ్యానము

ప్రకారము ఆలోచించినట్లయితే అందులో "అయితే" అనే ఒక చిన్న మాటకు గ్రీకులో అలా అనే మాట వాడబడినది. దానియొక్క అంతర్ దృష్టి ప్రకారము అందరూ రక్షింపబడాలని దేవుడు కోరుకొనుచున్నను దానికి విరుద్దముగా దేవుని యొక్క స్వభావమును తప్పుగా వర్ణిస్తూ కొందరు మనుష్యులు నశించిపోవుటకు ఆయన సమ్మతించుచున్నాడేమో అనే సందేహము ఆ మాటలో కనిపిస్తున్నట్లు భావించేవారు కొందరుండవచ్చును. అయితే అందులో ఉన్న సత్యమేమిటంటే అందరూ రక్షింపబడాలనునది ఆయన కోరికయై యున్నదని విశదమగుచున్నది" –ఎస్‌డిఏ బైబిలు కామెంటరీ, సంపుటి 7, పుట 615. క్రీస్తు యొక్క సువార్త పరిచర్యలో మనము ఆయన ప్రేమకు, కృపకు మరియు మానవ జాతియావత్తు రక్షింపబడాలనే కోరిక ఆ పరిచర్య యొక్క లక్ష్యమైయున్నదనే సత్యమునకు సాక్షులముగా పాల్గొనాలనే విషయము ఆయన ఆజ్ఞలో ఇమిడియున్నది.

**అపొ॥కా॥ 13:47 చదువుడి. యెషయా 49:6తో పోల్చి చూడుడి. ప్రాథమికముగా ఈ వాక్యము ఎవరికి వర్తిస్తుంది? అపొస్తలుడైన పౌలు దానిని ఏవిధంగా ఉపయోగించాడు.**

-----------------------------------------------

-----------------------------------------------

పాత నిబంధన ప్రవచనమును ఒకటి కన్నా ఎక్కువ విధాలుగా వర్తింపచేసే పద్ధతిని అనుసరించినట్లు కొన్ని సమయాలలో జరిగినది. ఇక్కడ అపొస్తలుడైన పౌలు ప్రాథమికముగా ఇశ్రాయేలీయులకు మరియు ప్రవచనము ప్రకారము మెస్సియాకు వర్తించేవిధముగా ఉన్న ఒక ప్రవచనమునకు సూచించుచు (యెషయా 41:8; యెషయా 49:6 మరియు లూకా 2:32 చూడుడి), అదే సమయములో దానిని నూతన నిబంధన సంఘమునకు అనువర్తింపచేసాడు. క్రీస్తు యొక్క ఆజ్ఞను సంఘము నిర్లక్ష్యము చేసి లేక దానిని ఏదో తగు మాత్రము ఆచరిస్తూ ఉన్నట్లయితే దాని యొక్క ఉనికి దేని నిమిత్తమై యుందో ఆ గురిని చేరుటలో అపజయము పొంది మరియు ఈ లోకములో అది పొందిన ప్రవచన పిలుపు విషయములో తప్పిపోయినట్లయివుతుంది.ః

**ఒక సంఘము ఎందునిమిత్తము పిలువబడినదో అంతరంగికముగా విమర్శించుకొనే స్థితిలో లేకపోవుట వలన దాని గురిని చేరలేక ఎటువంటి ప్రమాదములను ఎదుర్కొనవలసియున్నది?**

## గురువారం జూలై 2

## ప్రేమ ద్వారా ప్రేరేపణ పొందుట

''సాక్ష్యము ఎందుకివ్వాలి?'' అనే అంశము మీద ఈ వారము మనము చదువుకొనుచున్నాము. మన విశ్వాసమును ఇతరులతో పంచుకొనుట ద్వారా ఈ లోకమునకు దేవుడు చేసే పరిచర్యలో సంతోషముతో సహకరిస్తున్నామని లేక పాల్గొంటున్నామని అర్థమగుచున్నది. ఆయన ప్రేమను గూర్చి మనము సాక్ష్యమిచ్చుట ద్వారా ప్రజలు ఆయన కృపను మరియు సత్యమును ఎక్కువ స్పష్టముగా కనుగొనుటకు వీలున్నది కాబట్టి వారు రక్షింపబడుటకు గొప్ప అవకాశములను అది అనుగ్రహిస్తుంది.

అదే సమయములో మనము ఆధ్యాత్మికముగా ఎదగడానికి మనమిచ్చే సాక్ష్యము దేవుడు ఉపయోగించే ఒక సాధనముగా పనిచేస్తుంది. క్రీస్తు మనకు ఏమి చేసాడో దానిని మనము

ఇతరులతో పంచుకొనని యెడల మనము ఇతరులకు సువార్త పరిచర్య చేయనియెడల మన యదార్ధమైన ఆధ్యాత్మిక జీవితము ఊపిరాడక చనిపోయినట్లవుతుంది.

మానవ జాతియావత్తూ రక్షింపబడాలని ఎవరి హృదయమైతే ఎల్లప్పుడు కోరుకుంటూ ఉంటుందో ఆ హృదయముతో (దేవుని హృదయము) మనము ఇచ్చే సాక్ష్యము సంబంధమును నెలకొల్పుతుంది. ఆయన ఆజ్ఞకు విధేయత చూపుతున్నామనుటకు మనమిచ్చే సాక్ష్యమే ఒక నిదర్శనమై ఉన్నది. సాక్ష్యమివ్వడానికి అవసరమైన ప్రేరేపణ మనకు ఏవిధంగా లభిస్తుందో నేటి పాఠములో చదువుకొనబోవుచున్నాము.

**2 కొరింథీ 5:14,15, 18-20 చదువుడి. సువార్త నిమిత్తమై కష్టములను, బాధలను దుఃఖములను మరియు విపత్తులను అనుభవపూర్వకముగా ఎదుర్కొనుటకు పౌలునకు ప్రేరణ కలుగచేసినదేమిటి? క్రీస్తు కొరకు మన సేవలనందించుట కొరకు అదే ప్రేరణ మనలను ఏవిధముగా పురికొల్పుతుంది?**

ప్రేమ ద్వారా అపొస్తలుడైన పౌలు ప్రేరేపణ పొందియున్నాడు. మరే ఇతర కారణములచేత నీవు చేయలేని కొన్ని పనులను ప్రేమ ద్వారా నీవు చేయగలుగుతావు. “క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది” అని పౌలు ప్రకటించినప్పుడు ఆయన ఒక శాశ్వతమైన సత్యమును గూర్చి మాట్లాడుచున్నాడు. “బలవంతము చేయుచున్నది” అనే మాటలకు ఆవేశము చెందుట, ప్రోత్సహించుట. అధికారము చూపుట లేక ప్రేరేపించుట వంటి అర్థాలున్నవి. పౌలు సహజముగా చేయుచున్న తన చర్యలను క్రీస్తు యొక్క ప్రేమ అదుపు చేసింది. మరియు క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చే విధముగా ప్రేరేపించింది. మధ్యధరా సముద్ర తీర ప్రాంతాలలో రక్షణ ప్రణాళికకు సంబంధించిన సువర్తమానమును నిర్భయము గాను మరియు ఒకే ఒక దృక్పథముతో పౌలు ప్రకటించాడు.

“ప్రేమ హృదయములో నివసించవలసియున్నది. తన యజమానియైన క్రీస్తు యెడల తనకున్న హృదయ పూర్వకమైన ప్రేమ క్రైస్తవునికి ప్రేరణ అందించుట వలన తన సహోదరుల యెడల అతనిలో నిస్వార్థమైన సేవా భావము ఉద్భవించును” - ఎలెన్ జి వైట్, ఎడ్వంటిస్టు గృహము పుట 425.

మన కొరకు క్రీస్తు చేసిన గొప్ప బలియాగమును మనము నిజముగా గుర్తించినట్లయితే ఆయన ప్రేమలో మనము మునిగిపోయి మన కొరకు ఆయన ఏమి చేసెనో ఆ విషయాన్ని ఇతరులతో పంచుకొనుటకు మనము బలవంతము చేయబడుదుము.

**ఈ విశ్వమునంతటిని (నక్షత్రములతో కూడిన పాలపుంతను, నక్షత్రములను దేవదూతల సమూహమును, ఈ విశ్వమంతటిని ఇతర లోకాలను) సృష్టించిన ఆయనే మనందరి నిమిత్తమై సిలువ మీద మరణించి యున్నాడు. ఇతరులతో ఆ ప్రేమను పంచుకోవాలనే కోరికను ఈ విషయాలు మనలో ఎలా కలుగజేయలేకపోవుచున్నది?**

**శుక్రవారం** **జూలై 3**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ వ్రాసిన అపొస్తలుల కార్యములు అనే గ్రంథమునుండి “తన సంఘమును గూర్చి దేవుని లక్ష్యము” పుటలు 9-16 మరియు “యుగయుగాల ఆకాంక్ష” నుండి పుటలు 822-828 చదువుడి.

నూతన నిబంధన క్రైస్తవ సంఘము తన ఉనికి యొక్క లక్ష్యమేమైయున్నదో అనే

విషయాన్ని అర్థము చేసుకోలేని ప్రమాదమును ఎదుర్కొనుచున్నది. ఈ ప్రమాదమును గూర్చి ఎలెన్ జి వైట్ ఈ విధముగా వర్ణించింది. "యెరూషలేములోని క్రైస్తవ సంఘము మీద వచ్చిన హింసల వలన సువార్త కొరకు పనిచేయాలనే ఒక గొప్ప తేజము సంఘములో వచ్చినది. ఆ ప్రాంతములో దేవుని వాక్యము వెదజల్లబడుచుండగ గొప్ప విజయము సంభవించినది. మరియు అదే సమయములో మీరు సర్వలోకమునకు వెళ్ళి సువార్త ప్రకటించుడి అని రక్షకుడిచ్చిన ఆజ్ఞను మరియు సేవా పిలుపును శిష్యులు మరచిపోయిన ప్రమాదము కూడా ఏర్పడినది. దుర్మార్గమును ఎదిరించగలిగే శక్తి తీవ్రముగా పనిచేయుట వలన గొప్ప విజయము లభిస్తుందనే విషయాన్ని మరచిపోయి, యెరూషలేములో ఉన్న క్రైస్తవ సంఘమును శత్రువుల నుండి కాపాడుకోవాలనే ఒకే ఒక ఉద్దేశముతో వారందరూ అక్కడే ఉండిపోయారు. క్రొత్తగా క్రీస్తును వారి రక్షకునిగా అంగీకరించినవారిని అంతవరకూ సువార్త అందని ప్రాంతాలకు వెళ్ళి అక్కడ బోధించాలనే విధముగా వారిని తర్ఫీదు చేయకపోవుటవలన వారు ఎంతమట్టుకూ వారి పరిచర్య ద్వారా సాధించిన ఫలితములతో తృప్తిపడిపోయిన స్థితిలోనికి వారందరు వెళ్ళిపోయారు" అపొ॥కార్య పుట 105.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ఎలెన్ జి వైట్ వ్రాసిన పై సమాచారమును జాగ్రత్తగా పరిశీలించుడి. ముఖ్యముగా చివరి వరుసలో ఉన్న మాటలు. అటువంటి ప్రమాదములోనే నేడు కూడా మనము పడిపోయే స్థితిలో ఉన్నామేమో అని ఎందువలన చూచుకొనవలసియున్నది? మనముందున్న సువార్త పరిచర్యలో ఉన్న సవాళ్ళను పరిశీలించినట్లయితే ఇప్పుడు మనకున్న వైఖరి ఎంత ప్రమాదకరమైనదిగా ఉన్నది?

2. ప్రతి సువార్త గ్రంథము ఒకే విధమైన ఆజ్ఞతో ముగించబడుటకు గల కారణము ఏమనుకుంటున్నారు? మత్తయి 28:18-20; మార్కు 16:15, 16; లూకా 24:46-49 మరియు వాక్యాలు ఎటువంటి భావమును ఇచ్చియున్నవి? మరియు నేడు మనకు అవి ఇచ్చే భావమేమిటి?

3. నిజమైన ఆత్మీయత కలిగియుండటమంటే సాక్ష్యమివ్వడము మరియు సేవ చేయడమేనా? అది నిజమైతే ఏవిధముగా నిజమో ఆలోచించండి. లేనియెడల అటువంటి ఉచ్చులో పడకుండా మనము ఏవిధముగా జాగ్రత్తపడగలము?

4. మంగళవారము పాఠములోని చివరి ప్రశ్న యొక్క జవాబును గూర్చి మీ తరగతిలో చర్చించండి. సాక్ష్యమిచ్చుట మరియు పరిచర్య చేయుట ద్వారా మీ ఆధ్యాత్మిక ఎదుగుదలకు అవి ఏవిధముగా దోహదపడును? ఇతరులకు సహాయపడుటకు నీవు నేర్చుకున్న విషయాలు ఏమిటి?

5. మనలో ప్రతివారిని దేవుడు అమితముగా ప్రేమిస్తున్నాడనే విషయాన్ని గూర్చి చర్చించండి. దీని అర్థము ఏమైయున్నదని నీవు భావించుచున్నావు?

❖❖❖